**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 25.11.2017.**

## <u>గన్నవరం ఎయిర్‌పోర్ట్ పరిధిలో "144వ సెక్షన్" అమలు</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు ఎయిర్‌పోర్ట్ మరియు దాని చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా మరియు సజావుగా ట్రాఫిక్ నడవడానికి పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు విజయవాడ, గన్నవరం ఎయిర్‌పోర్ట్ పరిధిలో **55 రోజులపాటు అనగా ది.26.11.2017 నుండి ది.20.01.2018 వరకు** ***<u>'144 (2)వ సెక్షన్'</u>*** విధించడం జరిగింది.

"144(2)వ సెక్షన్" అమలులో ఉన్న సమయంలో పైన తెలిపిన ప్రదేశం నుండి 250 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం గుమిగూడరాదు, కర్రలు మరియు రాళ్ళు వంటి వాటిని పట్టుకుని తిరగరాదు.

-- xx --